Regd No. M. 3289

గోలకొండ పత్రిక

సంవత్సరమునకు	౬-౦-౦
ఆరుమాసములకు	౩-౦-౦
విడిపత్రిక	౦-౧-౦

విదేశములకు

సంవత్సరమునకు	౧౪ షిల్లింగులు
ఆరుమాసములకు	౮ ,,

షరా — ఆరుమాసముల తక్కువ కాలపు చందాకు పత్రిక ంపబడదు.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

సంపుటము ౧౧ { హైదరాబాదు-దక్కన్ ౨౭ మెహరు ౧౩ ౪౬ ఫ. / శా. శ. ౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర శ్రావణ బ ౧౩ గురువారము } సంచిక 33

అంతర్జాతి రాజకీయ విశేషాలు

చైనా జపాను సంగ్రామము

స్పెయిను విప్లవ పరిణామము

(ఒక ప్రఖ్యాత పత్రికా విలేఖరి)

నేడు ప్రపంచ మల్లకల్లోలమునకు గురియగుచున్నది ఏభూభాగమును గైకొన్నను, ఏదేశమును గాంచినను అచ్చటి పరిస్థితులు సక్రమముగాలేవని తోచును యూరోపు సామ్రాజ్యమునే గైకొనను పశ్చిమ దేశములనే తిలకించుదు కుడకాలుమైపు దృష్టి మరల్చినను భయంకర దృశ్యములు కన్నుల నలమికొనుచున్నవి

రాజ్యాక్రమణ పిపాస

చైనా ప్రాంతముల నాక్రమించుట తమ విధియని భావించు జపాను చైనావారితో డీకొని శాంఘయి జనుల యుద్ధముల గైకొనెను షాంఘ్లై టోకియో, పెకింగువార్తలు, రాయిటరు సర్వీస్ ద్వారా వచ్చు అందువార్తలు జపానువారి దుండగములు చాటెడున్నవి రణరంగమునందు పోయటయేగాక చైనావారి నావలను విధ్వంసమొనర్చుట, విషవాయు ప్రయోగము చేసి జనుల ప్రాణముల గైకొనుట ఈసంగ్రామమునందలి ఘట్టము,

రాజ్యాకర్షణ పిపాసయే ఈయుద్ధమునకు కారణమని తెలియవచ్చుటయేగాక ఇతర ప్రభుత్వములతో అందు ముఖ్యముగా రష్యాతో చైనావారు యొడంబడికలు గావించుకొనుట జపానునకిష్టములేదు పర ప్రభుత్వముల కన్న చైనాప్రజలను సంరక్షించుభారము తమదైయున్నదని జపానువారి సవాలు!

స్పెయిన్ విప్లవము

ఒకవైపు జపాను చైనాతో పోరాడుచుండ స్పెయినునందు విప్లవకారుల నాయకుడగు జనరల్ ఫ్రాంకో ప్రభుత్వసైన్యముల నోడించుటయేగాక వెలింషియా మున్నగు ముఖ్యప్రాంతములను వశపరచుకొనెను ఇటలీ నియంతయగు ముసోలినితో స్నేహము గావించుకొనుట ఇటీవలి వార్తలవలన విశదమగుచున్నది,

అబిసీనియా

జపానువారికి తోడుపోయిన ఇటలీనియంతయగు ముసోలిని అబిసీనియా ప్రాంతము నాక్రమించుకొనెను అబిసీనియా చక్రవర్తియగు హైలిసాలిసి రాజ్యమును వీడి ఇంగ్లాండునందు దేశాంతరవాసియైయున్నాడు

ఆక్రమించబడిన అబిసీనియాయందు నూతన ప్రభుత్వము ప్రజాక్షేమము నారయక, స్థానికుల హింసించుట-స్త్రీలను చెఱుపుట-ధనము కొల్లగొట్టుటయందు నిమగ్నమైయున్నది

కొందికాలములోనే అబిసీనియా రాజధాని పట్టణమగు అడిస్అబాబానందు ఇటలీ భూపాలకుని రాజ్యపట్టాభిషేకము జరుగునట ఇది ఎంపైర్ ప్రెస్ ఏజన్సీవారి వార్త

అండమాను దీవులు

అండమాను దీవులందు గొప్ప కారాగారముగలదు హిందూదేశమునందలి విప్లవకారులను, తీవ్రవాదులను గావించెడి దొంగలను ఈ దీవులందుంతురు,

భారతదేశమునందలి ఆరు రాజధానులందు అనగా బొంబాయి, మద్రాసు మున్నగు కాంగ్రెసు ప్రభుత్వము లున్నచోట్లయందు రాజకీయ నిర్బంధితులను కారాగారవిముక్తుల జేయుటగలన అండమాను కారాగారమం దున్నవారు తమకు విముక్తి యొసంగబడవలెనని నిరశనవ్రత మొనరించిరి ఈ విషయము "గోలకొండపత్రిక" పాఠకులకు విదితము సుమారొక మాసానంతరము మహాత్మాగాంధి జవహరలాల్ నెహ్రూ మున్నగు దేశీయ నాయకుల ప్రార్థనపై ఈఘోర నిరశనవ్రతము ముగింపబడెను

అయినను ఈ కారాగారమందు నివసించుచున్నవారల విముక్తి త్వరలో జరుగునో లేదో చూడవలసియున్నది విముక్తి నిరాకరించబడినచో నిర్బంధితులు యేమిచేయనెంచిరో అదియు తెలియగలదు

రాబోవు విషయములు

ఇకముందు "గోలకొండ పత్రిక" లో తరచుగా "అంతర్జాతీయ విశేషా"లను ప్రకటింప పత్రికానిర్వాహకులు సమకట్టినందువలన పాఠకలోకమునకు భూగోళమునందు జరుగుచున్న చర్యలను క్లుప్తముగా నివేదింపబడుచుండును రాబోవు సంచికయందు ఫ్రెంచి జర్మను ప్రభుత్వముల మైత్రి, అబిసీనియానందలి దురంతములను విపులముగా చర్చింపబడును

న్యాయమూర్తులగు శ్రీరామచంద్రనాయకుగారు

ఎం ఏ, బ్యారిస్టరు

సంక్షిప్త జీవిత వివరములు

ప్రజా శ్రేయోభిలాషులని ప్రఖ్యాతిగాంచిన నైజాంప్రభువుగారు ఫర్మానా ద్వారా శ్రీరామచంద్రనాయకు ఎం, ఏ, బ్యారిస్టరుగారిని యున్నత న్యాయస్థానమునందు న్యాయమూర్తులుగా నియమించుట సంతోషావహము ఉన్నత న్యాయస్థాన స్థాపనమునుండి గౌరవము గడించిన ఆంధ్రన్యాయవాదులలో వీరు ఒకరై రెండవవారైయుందురు

మహబూబు నగరము జిల్లాలోని వనపర్తి సంస్థానము వీరి జన్మస్థానము వీరిపూర్వులు చాలకాలమువరకు సంస్థానమునందు దివానులుగానుండి సంస్థానాభ్యుదయమునకు సలిపినకృషి సంస్థానప్రజలకు చిరస్మరణీయము

మార్చిమాసమున నగరమునందు సమావేశపరుపబడిన సమాజ్యాసక సభయందు వీరు గనబరచిన వ్యాద్యేగన, వక్తృత్వశక్తి మహాగంభీరము లనుట నిశ్చయము

వీరుక్రమముగా వృత్తియందు ప్రాముఖ్యత గడించుచున్నందున, యితరులవలె, వృత్తియందే లీనులుగాక ప్రజాహితకార్యములం దుత్సాహముతో కృషిసలుపుచుండిరనుటకు "వివేకవర్ధని పాఠశాల" "అనాథాలయము" లందు వీరు సలిపిన సేవక్రియల నిదర్శనములు స్త్రీవిద్యావ్యాప్తికి స్థాపింపబడిన బాలికల ఉన్నతపాఠశాల సంస్థాపకులలో వీరొకరు

సంస్కార ప్రియత్వము

సంఘమునందు ప్రబలియున్న మూఢాచారములు, అవర్థసాంప్రదాయములు సంస్కరింపబడనంతవరకు హిందూసంఘము వృద్ధిజెందవీలు లేదని వీరి దృఢాభిప్రాయము హిందువులభ్యుదయమునకు సంఘస్వాతంత్ర్య మత్యవసరమనియు, హిందూ ఔన్నత్యమునకు బ్రాహ్మణులే ముఖ్యులనియు, వారు తమవిద్యుక్తధర్మము వర్జించినందుననే యీ ఘోరవిపత్తు సంభవించినదనియు, వారియందు నిష్కామ కర్మయోగమును జీవింప జేయవలయుననియు అదియే మోక్షదాయకమనియు, ౧౯౨౭ సంII వ సంఘ సంస్కార మహాసభ అధ్యక్ష సంఘోద్యతులుగా నుద్బోధించిన రహస్యములు వీరి సంఘసంస్కారాభిమానమును తేటతెల్లజాటుచున్నది

విద్యాసేవ

స్త్రీయుల విద్యకై ప్రభుత్వమువారు సుమారు కోటిరూప్యములు ప్రతివత్సరము వెచ్చించుచున్నను తగరీతిగా ఫలవంతము కాకుండుటయేగాక విద్యావిషయములందు ప్రజలకట్టిస్వాతంత్ర్యము లేదను రహస్యమెరిగి వీరు సుమారు మూడు సంII లవరకు ప్రజాపక్షవిద్యా మహాసభయందు రేయింబవలు కృషిసలిపిరి

రాజకీయచతురత

ప్రజలయందు రాజకీయ జాగ్రదావస్థ కలిగించి ప్రభుత్వమునకు ప్రజలకోరికలు నివేదించుటకు నగరమునందు స్థాపించిన హైద్రాబాదరాజ్య సంస్కార సంఘమువారు నగరమునందు ప్రథమరాజకీయ మహాసభను సమావేశపరచ నిశ్చయించిరి ప్రభుత్వమువారనుమతి ప్రసాదించుటకు నిరాకరించినందున బరారు ప్రాంతమందలి ఆకోలాలోవీరి యధ్యక్షత క్రింద సమావేశమయ్యెను ఆనాటి వారి అధ్యక్షోపన్యాసము వారియందలి రాజకీయ నీతిని, చతురతను విశదపరచుచున్నది

మహారాష్ట్ర, కర్ణాటక, మహాసభల యందేగాక ఆంధ్రమహాసభలయం దుపన్యసించుచు తమ ఆంధ్రభాషాభిమానము విశదపరచిరి

ఇది ఆది అననేల ఆంధ్రమహారాష్ట్ర కర్ణాటకాది ప్రాంతముల వారికొరకు శ్రద్ధవహించి సేవ సలిపిన దేశసేవాసక్తుడు, హైద్రాబాదరాష్ట్రమునకు, దాని గౌరవమునకు సర్వసంరక్షకులుగా పాటుబడిన దేశాభిమాని

దానధర్మములు

ప్రజాహిత కార్యములకు దానధర్మములు చేసిన ఉదారులు ఇటీవలనే వీరు రు ౩౦౦౦ లు తమతండ్రిపేర — కీ శే శేషాద్రినాయకు "శేషాద్రిహాలు" కట్టించుటకు యొంగ్మెన్స్ యింప్రూవ్మెంటు సొసయిటీవారికిచ్చి యున్నారు వీరి దానధర్మములు పొందని సంస్థయే యీరాష్ట్రమున లేదని చెప్పవచ్చును

వీరియొక్క గొప్పయుద్యోగములకొరకు మొంగము వాచియున్న హిందువులకిది చాలా ఉత్సాహకరము

బాల్యము, విద్యాభ్యాసము

వీరు క్రీ శ ౧౮౮౦ సంII న వనపర్తి సంస్థానమునందు జన్మించిరి రాజకీయకలిగిన వీరు బాల్యదశను ఆటపాటలందు వ్యర్థపరచక కొంతవరకు కాంగ్రసు ఇంగ్లీషు ఉర్దుభాష అచ్చటనే యధ్యయనించిరి బాల్యమునుండి వీరియందే ర్పడిన విద్యాభ్యాసనశక్తిని గాంచి వీరి తండ్రిగారు వీరిని హైదరాబాదకుం చాదర్ఘాటు హైస్కూలునందు చేర్చిరి మెట్రికుపరీక్షాంతరము వీరు, ఆకాలములో నగరమునందు మహారాష్ట్రప్రభావము ప్రసరితమై యుండినందున ఉన్నతవిద్యాభ్యాసమునకు పూనానగరమున కేగి అచ్చట కొంతకాలము న్యూ ఇంగ్లీషు హైస్కూలునందభ్యసించి చివరకు దక్కన్ కాలేజీలో ప్రవేశించిరి వీరియందు నానాటికి వృద్ధిగాంచుచున్న విద్యాసక్తివలన వీరింగ్లాండునకేగి యెడింబ్రా విశ్వవిద్యాలయమునందు పట్టభద్రులై ఎం ఏ, పట్టముబొందిరి అటుతర్వాత వీరు లింకన్సుయిన్ నుండి ౧౯౧౩ సంII వ బ్యారిస్టరు పట్టముబడసి నాకసంII పుకాలము బొంబాయినగరమునందు న్యాయవాది వృత్తి ప్రారంభించినను మనస్కరించక స్వస్థానమగు హైద్రాబాద నగరమునకేతెంచి ప్రాక్టీసుప్రారంభించిరి

ప్రజాసేవాభిలాష

బాల్యమునుండి వీరియందు ప్రదర్శితములగుచున్న ధైర్యసాహసములు వక్తృత్వశక్తిగాంచి వీరిస్నేహితులేగాక ఉపాధ్యాయులు సహితము మెచ్చుచుండిరి పుష్పపుట్టంగనే పరిమళించు చుందునటుల వీరి యమూల్య గుణములు వీరు ముందొక గొప్పవ్యక్తులుగా పరిగణింపబడుదురని విశదపరచుచుండెను వీరు న్యాయవాదివృత్తియవలంబించినను వీరి హృదయమునందు [illegible] డిన ప్రజాసేవాభిలాష క్రియా [illegible] గాంచుట కవ్విళ్ళూరుచుండెను గో ఖేమహాశయుని మరణమునా [illegible] సంII

పురపాలక సంఘపు యెన్నికలు

రాబోవు శనివారము ౨౫ మెహరు రోజు జరుగబోవు యెన్నికలకు పోటీ సలుపుచున్న అభ్యర్థులు

అభ్యర్థులు	డివిజను
మహమ్మదు మొహియుద్దీన్, మహమ్మదలీ	అవ్వల్ అందరూన్
మీరు అహమదలీఖాన్, గణపతిరావు	దువ్వం ,,
సయ్యదు అహమదు మొయిద్దీన్, సయ్యదు మహమ్మదు అహసన్	సువ్వం ,,
మ హా అలంఖాన్	చహారం ,,
గులాం మ ఖాన్, లక్ష్మణరావు	అవ్వల్ బేరూన్
లక్ష్మినరసయ్య, గుండేరావు హార్వాళ్కర్	దువ్వం ,,
వి రాంకిషన్ రావు, ప్రేంజి	సువ్వం ,,
గులాం ముస్తఫా, కేశవరావు	హల్తె అలీఫ్
పాండురంగ జోషి, శ్రీధర వామన్ నాయక	హల్తె బె
ముకుందదాసు, హాకీం నారాయణదాసు	హల్తె తెం
కృష్ణస్వామి ముదిరాజ, మ జమాల్ఖాన్	హల్తె దాల్
రఫీయొద్దీన్, శ్రీపతిరావు	హల్తె హె
మ అమరుల్లా, మ అబ్దుల్ రహమన్	హల్తె వాల్

పోలింగు స్టేషనులు

అవ్వల్ అందరూన్కు		మ్యునిసిపల్ ఆఫీసు
దువ్వం	,,	మహారాజా బహద్దుర దేవ్డి
సువ్వం	,,	చావు మార్కెటు
చహారం	,,	నిర్ణయము కాలేదు
అవ్వల్ బేరూన్		ఆయిజా పాఠశాల
దువ్వం	,,	ఘూల్పాగు లాల్దర్వాజ
సువ్వం	,,	ధందూలాలు బారాదరి
హల్తె	అలీఫ్	వనపర్తి రాజగారి బంగ్లా
,,	బె	గుబ్బిచౌకిటేటరు
,,	తెం	గోషామహలు పాఠశాల
,,	దాల్	జ్ఞానబాగు
,	హె	ముస్తదుపురామిడిల్ స్కూలు
,	వాల్	బాగేలం

సమయము

ఉదయము ౯ నుండి ౧౨ వరకు, మధ్యాహ్నము ౧౪ నుండి ౫ గంటలవరకు ఓటర్లు వోట్లొసగవచ్చునని కార్పొరేషన్వారు దెలుపుచున్నారు

సెలవు దినము

౧౩౪౬ ఫసలి మెహరు ౨౫ శనివారము నాడు మునిసిపల్ ఎన్నికలు జరుగును గాన ఆరోజు హైద్రాబాదు నగర ప్రభుత్వ కార్యాలయములకు, పాఠశాలలకు సెలవుదినము ఇచ్చుటకు ఆజ్ఞాపింపబడెను

నవాబు బసాలత్ జా బహద్దుర్

నవాబు బసాలత్ జాబహద్దుర్ గారు ఉస్మానియా విశ్వవిద్యాలయము కీష్ణందిరి కట్టడములోమన్న ఆర్టుకాలేజ్, హాస్టల్ ఆర్టుకాలేజి స్పోర్ట్సు గ్రౌండ్ ఫిజికల్ క్లాబ్ లను తెరచెదరుగా తెలకించిరి విందేర్పాటు చేయబడెను

శ్రీ రామచంద్ర నాయకుగారు

నవాబు మిర్జాయార్జంగ్ బహద్దర్ గారు న్యాయశాఖ మంత్రిపదవిని స్వీకరించినందున ఖాళీ అయినస్థానమున శ్రీయుత రామచంద్ర నాయకు ఎం ఏ, బార్-ఎట్-లా గారిని నియమించుటకు ప్రభువు గారు ఆజ్ఞాపించిరి

తెలంగానా

కొన్ని అనివార్య కారణముల వలన అనుకొనినటుల ౭ సెప్టంబరు ౧౯౩౭ తేదిన పత్రిక ప్రకటింపజాలము ప్రకటన తేది ముందు తెలుసజడుసని పత్రికా సంపాదకులు దెలుపుచున్నారు.

ముల్కీ భాష

ఉన్నత న్యాయస్థానమువారి శ్రద్ధ

ఉన్నత న్యాయస్థానమునుండి ౯-౭-౧౩౪౬ ఫసలి ౪/౪ ద్వారా ముల్కీ భాషల గురించి వెలువడిన గస్తీల అమలు జరుగనట్లు ఉన్నత న్యాయస్థానమువారికి తెలియవచ్చుటచే ఈ గస్తీవిషయమై న్యాయాధికారులు శ్రద్ధ వహించుటకు హెచ్చరించిరి

న్యాయస్థానముల వేళలు

న్యాయశాఖల ఇనస్పెక్టింగు ఆఫీసరుగారు ఉన్నత న్యాయస్థానమువారికి క్రింది న్యాయాధికారుల గురించిన తెల్పినదాని ననుసరించి ఉన్నత న్యాయస్థానమునుండి ఈదిగువ విధమున ఉత్తరవు ప్రకటించిరి-"క్రింది న్యాయస్థానముల వేళల విషయమై బొత్తిగా అమలు జరుగుచుండుటలేదు ఇదివరలో ఎన్నో సార్లు ఆయుములు హెచ్చరించినను గమనించుటలేదు కాబట్టి, ఇకముందట హాజరిరిజిస్టరులో తప్పులేక, పొద్దునేక ప్రత్యేక శ్రద్ధతో వ్రాయుచుండుటయేగాక న్యాయాధికారులు తము రాకపోకలకై స్వహస్తాక్షరములలో నుండవలెను ఇకమీదట కార్యాలయ వేళల అతిక్రమణల గురించి మాకు ఫిర్యాదు చేరినచో న్యాయశాఖ వారు కఠిన చర్య గైకొనవలసియుండును

పెద్దన్నయ్యకు ౨౦౦ జీతము

ఇటీవల హైద్రాబాదుకు విచ్చేసి తిరిగి తమ స్వస్థానమునకు వెంచేసిన మౌలానా షౌకతాలిగారికి నెలనెలకు రు ౨౦౦లు కల్దర్లు అజమాంతము యిచ్చుచుండుటకు ప్రధానామాత్యులు అంగీకరించిరి,

నిజాంగారి జన్మదినోత్సవ బిరుదములు

నవాబు మల్హారుల్ముల్కు బహద్దురుగారి కుమారులును, ఆలాహజ్రత్ నవాబు అఫ్జలుద్దౌలాగారి మనుమడునగు నవాబు ఖైర్నవాజ్ జంగ్ బహద్దురుగారి కుమారులగు మహమూదలీఖాన్ గారికి మహమూద్ జంగ్ బహద్దుర అక్రామొద్దీన్ (జాగీర్దారు) గారికి అక్రాంజంగ్ బహద్దురు రాజ్యాంగవిషయ శాఖ కార్యదర్శులగు మిర్జాఅలీ యార్ఖాన్ గారికి అలీ యావర్ జంగ్ బహద్దురు ఇదివరకు బాబె హుకూమత్ కార్యదర్శియగు సయ్యద్ మహమ్మదు మెహిదిగారికి మెహిదినవాజ్ జంగ్ బహద్దురు నర్సిఖాన్ ఖజానా మొజాతెమీందుగు పాహాజాదా యావర్ అలీఖాన్ గారికి యావర్జంగు బహద్దుర్ అను బిరుదములు ప్రసాదింపబడినవి

సారస్వత గుచ్ఛము

కృషీవలుని మేలుకొలుపు

కొమరగిరి నారాయణరావు
(ఆంధ్ర వాఙ్మయ సేవాసమితి)

ప్రొద్దు చుక్కదయించె నే ప్రొద్దులేదు
సద్దు సేయక నీవిట్లు శయ్యమైన
నిద్దురను దేలుచుంటివి రద్దిలేక
ఎద్దులను గట్టుకో లెమ్ము పెద్దకాపు.

తొలుత జామున మిగుల సంతోషమునను
కూయుచున్నది కోళ్లజ్ఞ కుక్కుటంబు
తెలివి గొనిలేక మా యీ తలయును నను
మెలకునను గొను మదీ దున్నవలయు నీవు.

కలకలంబుల సలిపి నిశ్చలత మధుర
గాన నినదముల వెలయగా నొనర్చు
విహగములు గూడ జకితమై వింతగాను
పలుకుచున్నవి లేలెమ్ము పొలముఁ జేర.

మంద మందస్మితానంద మయముగైన
మంజులంబులనుండి సమంజ సముగ
మలయ మారుత వీచికా వలుల దనియ
జేయు పవమానుఁడదె వచ్చెనోయి లెమ్ము.

చెట్టు చెట్టుకి దిరిగి తాదట్టిలోన
జియ్య తేనియలను గూర్చ దిట్టయయ్యె
పట్టుదలతోడ నున్నది గట్లుజేరి
తేటి నీసాటి కష్టించు బోటిలెమ్ము.

స్నాన సంధ్యా విశిష్ట నిష్ఠాన్వితులగు
భూసురోత్తము లదిరొ ప్రభూదమునను
గాఢ నిద్రనువీడి గంగాప్రవంతి
జేరుచున్నారు లేలెమ్ము సేద్యకాడ.

మేలుకొమ్మింక నిదుర నీ మేలిమునుగు
దెలిచి యొకసారి నిద్ర సమున్తేజమునను
ఉదయినీ ప్రభాకలిత సజ్యోతి గూడ
జిలుకుచున్నది కిరణ సంజీవములను.

అన్న నీకన్న మున్నెతా మిన్నలయ్యె
నెన్నో జీవాలు నిర్భాంధ స్నేహములను
దెలిచి మేల్గాంచి కర్తవ్య కరణిమున్నె
లెమ్ము లే లెమ్ము వేగ పొలమ్ముజేర.

ధాత్ర్యహార్నిశ సువిధాన వ్యధికరణ
వ్యవహారులకు సుపా హారమిడుదు
విశ్వ విశ్వంభరా ప్రద్యార్థిపంద్భ్రంద
చకితార్థ జీవితా శయము నీవు.
ధరను పాలకవర్గ పురిపాలనోదయా
దార భూతమగు నిధానమీవు
వసుధ వర్తక సంఘ వర్తన వ్యాపార
కర్తలకును మూల కర్తవీవు.

మఱియు సకల సంస్థిత చరాచరములకును
నిత్య నైమిత్త కాహార నియతి వీవు
సకల ధర్మ ప్రదాతవు శాంత మూర్తి
వీవె నికృష్ట జీవ కృషీవలుఁడవు.

"అయోమయము"

(డా. ఆరావముదాచార్య)

ఏ ప్రదేశాన పుట్టానో? ఏ ప్రదేశ
మున పెరిగినానో? ఎచ్చోట ఉనికిపట్టొ?
తెలియరాదు! స్పష్టముగను తేటబడదు!

ఎన్ని దేశాలు తిరిగానో? ఇప్పు డేప
దేశ మెళ్ళాలో? కర్తవ్య లేశ మేమొ?
తెలియరాదు స్పష్టముగను తేటబడదు!!

కలము చేపట్టి ఎన్నెన్ని గ్రంథ రత్న
ములను వ్రాయాలో? కత్తి చేబూని కదన
రంగమున కరకాలో? యీ రంగభూమి
నెన్ని నాటకంబులు నటించవలెనో?
తెలియరాదు స్పష్టముగను తేటబడదు!!

ముక్కు మూసుక మౌనియై ముక్తి నొంద
వలెనో? సింహ పీఠమునెక్కి భాగ్యమైన
రాజ్య మేలవలెనో? గొప్ప రాజునో తె
లియరాదు స్పష్టముగను తేటబడదు.

భారతి!

(సత్య దుర్గేశ్వర కవులు)
శతావధానులు

ఎన్నడు పుట్టితో స్వర్గవా
మెచ్చుట కట్టితో కట్టలేదొ భా
గ్యోన్నతి నెన్నడైన గనియుంటివో
లేదొ వికస్వరాంబుజా
భ్యున్నతిబోలె నీ ముఖము నుంచితో
లేదొ ఎరుంగ నింతవట
మున్నది నా వివేకధన
మూఢతయో మఱియేమొ భారతీ!

జరిగినదానికేమి ఇఁక స్వా
ర్జితగేహము పొందుచున్నదో
చురుకును గాంచిదాని కగు
చొప్పు మరమ్మతులన్నియుం బిరా
బిరి జరిపించి యాధునిక
ఫక్కి యలంకరణం బొనర్చి లో
నగిరి సుఖాసనంబున ద
యారయి కూర్చొను మమ్మ భారతీ!

అప్పుడే ఎందు కిదియంత యంచు దలప
వలదు హిమఖండములు వాయువులకు గరగి
నీరమగురీతి నిక్కట్టు లారిపోవు
అంచితంబుగ దైవ మేతెంచువాడు.

సరియె కాని శిరబ్భ్రరంబిపుడు కా
సంతైన దొసఁగైనా?
మఱలన్ లేద? చికిత్సకుల్ గలరుగా?
మాట్లాడ వేమమ్మ! పో
మఱి మాకాళ్లకు నొప్పిపుట్టెనని ఈ
మధ్యంగదా చెప్పితి
తరి ఎట్లుండెె? భయమ్ము లేదు చెపుమా,
తగ్గెన్ గదా భారతీ!

చారెడు నేత్రముల్ సరసిజస్ఫురణన్
ప్రకటింప, ఫాలమం
దారస చిహ్నముంచి, నలుపై
పుల గ్రమ్మిన పెన్నెరుల్ దరిం
జేరిచి చక్కనౌ జెట రచిం
చి పసందగు దుస్తులాని శో
భారము జిమ్ము వజ్రమిక
మైగొని, రంజిలు మమ్మ భారతీ!

విన్నార

డాక్టర్. ఎం. వి. నాయుడు.

హిందూదేశములో మలేరియా జ్వరమునకు హేతువైన పదమూడు రకాలదోమలు కలవు.

* * * *

ఆఫ్రికా నల్లసిద్దీలకు క్యాన్సర్ వ్యాధిరా నేరాదు.

* * * *

తమాటపండ్లు చాలా సులభముగా యితరపంట్లకంటె వాయువులను వాసనలను పీల్చుకొంటవి.

* * * *

హిపనాటిజమ్‌వల్ల దంతవ్యాధులను కుదుర్చుటకు లండన్ పట్టణములో, రాయల్ దంతవైద్యశాలలో ప్రయోగించుచున్నారు.

* * * *

పెనామా గవర్నమెంటువారు ౧౯౩౬ మఱియు ౧౯౩౭ సంవత్సరమునందు మలేరియా వ్యాధిని ధ్వంసము చేయుటకు యుద్ధము చేయుచున్నారు.

* * * *

ఎలిక్ట్రిక్ స్టెత్సకోపు వల్ల మనుష్యుల యొక్కగుండె దేహపరిశ్రమమునందు దేహపరిశ్రమ చేసిన తరువాతయెట్లాకొట్టుకొనేది, లేడి మూతో, ఇతరదేశములకు వినిపించినారు.

* * * *

మనకడుపులోనుండు, ప్యాన్క్రియాస్ కో ల్యాంగర్ హన్ ద్వీపములను భాగములున్నవని మొట్టమొదట ల్యాంగర్ హన్ అనువాడు వైద్యవృత్తిలో విద్యార్థిగానున్నప్పుడు కనిపెట్టెను. ఈ ప్యాన్క్రియాస్ యొక్క లోపమువల్ల నేమూత్రములో అతిశర్కరసంభవించుచున్నది.

* * * *

శుభ్రముగా పెట్టని దంతములవల్ల అనేక దంతవ్యాధులు సంభవించి, అజీర్ణమునకు హేతువగుచున్నది,

* * * *

ఆస్ట్రేలియాలోవుండు మేల్‌బోర్న్ పట్టణములో కట్టబడు పెద్దఆసుపత్రిలో రోగులుండు వార్డులు చిన్నవిగా గాని, లేక పెద్దవిగా గాని యిచ్ఛ ప్రకారము చేసికొనుటకు, కట్టినప్రక్కగోడలన్ యొక్క దలంటే అక్కడకదల్చి పెట్టునట్లు నిర్మాణము చేయుచున్నారు.

* * * *

ఒక జపానీయవైద్యుడు యొక్సరేతో ఆరోగ్యవంతుల యొక్కయు, రోగులయొక్కయు గుండె, ఊపిరితిత్తుల చలనచిత్రములను ధ్వనిని ప్రతిఫలింపచేయ కలిగినాడు.

* * *

ప్రకటన

బల్దా కల్లు సారాయి దుకాణముల హర్రాజ్

బల్దాయొక్క మఫురూసి సారాయి దుకాణములు మరియు కంపోండ్లలో వుండబడె కల్లుదుకాణముల హర్రాజుల ఆరంభము ది ౯ ఆబాన్ సన్ ౧౩౪౭ ఫసలి నుండి దఫ్తర్ నాయబ్ నజామతు ఆబ్కారీబల్దా నారాయణ గూడెంలో కాగలదు. కావున మామిలా కావలయువారలకు దఫ్తరంలో విచారణ వలన వెల్లడిగా గోచరంకాగలదు. హర్రాజు యొక్క యేలాన్ మరియు దుకాణములసంఖ్య వేరే ప్రకటింప చేయనైనది.

మదద్‌గార్ నాయబ్ నాజిమ్

ఆరోగ్యము వైద్యము

ఆ హా ర ము

—డా. పి. బి. ఆచార్య

కటుద్రవ్యములు

అధికమైన అగ్ని వాయువు భూతలమువలన కటుద్రవ్య ముత్పత్తి యగును. కటురస ద్రవ్యము ను సేవించినతోడనే నాలుకయం దొకవిధమైన ఉద్వేగము కలిగి నోరు కళ్లు ముక్కు వీటినుం డి నీరుకారును. మాటమండి బాధను కలిగించు ను. కంఠరోగము మాంద్యము శోథ అనునీ వ్యాధులను పోగొట్టును! వ్రణముల నిండింపజేయు ను. అగ్ని దీపనము రుచి జీర్ణము మొదలైనవాటిని కలిగించును. కఫవాతములను హరించి పిత్తమును వృద్ధిచేయును శీఘ్రముగ జీర్ణమగును. మేధస్సును కరగించి స్థౌల్యమును తగ్గించును. క్రిమిహరము. చర్మవ్యాధులయందు వాడు... అధికముగ సేవింపబడినచో శుక్రనాశము ... నాశము; మూర్ఛ దాహము, కంపము, కాల మొదలైనవి కలుగును.

కషాయద్రవ్యములు

పృథివీ,వాయుభూతముల ఆధిక్యతచేత కషాయద్రవ్యము జనించును. కషాయరసము పదార్థము సేవించిన వెంటనే మరి యే రసముగల పదార్థము తిన్నను ఇతరముల రుచి తెలియదు. రక్తశుద్ధిని చేయును. వ్రణముల మాన్పును. మలము గట్టిపరచును. శరీరమునందలి స్రోతస్సులను బంధించును. చర్మమునకు కాంతినిచ్చును. కఫపిత్తములను హరించును. వాతమును వృద్ధిచేయును. అధిక సేవనవలన హృద్రోగము శుక్రనష్టము చిక్కిపోవుట దప్పి మలబంధము మొదలైనవి కలుగును.

రసములకును త్రిదోషములకు గల సంబంధము

శరీరముయొక్క ఆరోగ్య నారోగ్యముల కు ప్రధానమయిన త్రిదోషములకు నీ షడ్రసముల కును గల సంబంధముకూడ వివరముగ చెప్పబడినది. ఎట్లన—? మధురము, ఆమ్లము, లవణము అను రసములు వాతమును హరించి కఫమును కలుగజేయును. తిక్త కటు కషాయములు కఫమునుపోగొట్టి వాతమును పుట్టించును. కషాయతిక్త మధురములు పిత్తమును హరించును. ఆమ్ల లవణ కటు రసములు పిత్తవృద్ధి చేయును.

రసములకును ఋతువులకును గల సంబంధము

మధురరసము హేమంత ఋతువునందును లవణరసము శరదృతువునను ఆమ్లరసము వర్షఋతువునందును, కటురసము గ్రీష్మఋతువునందును తిక్తరసము శిశిరఋతువునందును కషాయ రసము వసంతఋతువునందును వృద్ధినొందుచు శక్తివంతముగనుండును.

గుణములు

గుణములు ఇరువది. ప్రతివస్తువునకు ఇరువది గుణములలో ఏదొక్కగుణమైనను తప్పక ఉండితీరును. ఆగుణము లెవ్వియన?

1. గురు— 2. లఘు 3. స్నిగ్ధ— 4. రూక్ష 5. తీక్ష్ణ— 6. మంద 7. స్థి— 8. చర 9. పిచ్ఛిల— 10. విశద 11. శీత — 12. ఉష్ణ (13. మృదు— 14. కర్కశ 15. స్థూల— 16. సూక్ష్మ 17. ద్రవ— 18. శుష్క 19. శ్లక్ష్ణ— 20. ఖర ఇట్టి ఈ గుణములు . . . . కుండలీకరణమున చేర్పబడిన రెండును పరస్పర విరుద్ధగుణములు.

త్రిదోషములకును గుణములకును గల సంబంధములు

వాత ప్రకోప సమయమున శీతలము, అల్పత్వము, రూక్షత్వము, ఖరత్వము, మొదలగు గుణములు కలుగును పిత్తప్రకోప సమయమున ఉష్ణము, తీక్ష్ణము లఘుత్వము మొదలగునవి కలుగును. కఫప్రకోపమున గురుత్వము, పిచ్ఛిలత్వము స్నిగ్ధత్వము, శీతలము మొదలగు గుణములు కలుగను.

వీర్యము

వీర్యము రెండువిధములు 1. ఉష్ణవీర్యము 2. శీతవీర్యము. ప్రతివస్తువునందును ఏదోయొక వీర్యముండును. అనగా ప్రతివస్తువును శరీరమునకు వేడికలిగించునదిగాగాని చలవకలిగించునదిగాగాని యుండితీరును.

వీర్య త్రిదోష సంబంధము

సాధారణముగా ఉష్ణవీర్యమునగల ద్రవ్యములు వాతకఫములను పోగొట్టి పిత్తమును వృద్ధి చేయును శీతవీర్యముగల ద్రవ్యములు పిత్తమును తగ్గించి వాతకఫములను వృద్ధిచేయును.

రసవీర్యములకుగల సంబంధము

ఆమ్ల లవణకటు రసములుగల పదార్థములు ఉష్ణవీర్యముగలవిగను, తిక్త కషాయ మధురరసములుగల పదార్థములు శీతవీర్యము కలిగి యుండును.

విపాకము

విపాకమనగా మనము తిన్న యాహారము జీర్ణమయినతరువాత చెందుమార్పు అని చెప్పవచ్చును. అట్టివిపాకము 3 మూడువిధములు.

1. మధురవిపాకము 2. ఆమ్లవిపాకము 3. కటువిపాకము.

మధుర లవణరసములుగల పదార్థములు తిన్నచో మధురవిపాకమును. ఆమ్లరసములుగల పదార్థములు తినినచో ఆమ్లవిపాకముగను కటు తిక్త కషాయ రసములుగల పదార్థము తినినచో కటువిపాకముగను మారును. ఇట్లు విపాకము అనగా జీర్ణమయినతరువాత చెందుమార్పు మూడువిధములుగ వర్ణింపబడినది.

ప్రభావము

ప్రభావమనగా మనచే తినబడిన యాహారము లేక ఓషధియొక్క మహత్తరమైన శక్తి అని చెప్పవలెను. ఈ ప్రభావమునకును ఆద్రవ్యముయొక్క రసగుణ వీర్య విపాకాదులకును ఏవిధమయిన సంబంధము లేకపోవచ్చును. వాటి ననుసరించి ప్రభావముండ నక్కరలేదు. ఇట్టి అతీతశక్తికే ప్రభావమనగను ఈప్రభావము కేవలము ద్రవ్యమును ఇట్టిదియేయుండును. రసగుణ వీర్యవిపాకములు సమానముగాగల రెండు వస్తువులయొక్కయు కార్యము లేక ప్రభావము భిన్నభిన్నములుగ నుండవచ్చును. అనగా ఒక వస్తువొక కార్యమును రెండవవస్తువు మరియొకకార్యమును చేయవచ్చును ఇట్టి స్వతంత్ర శక్తికే ప్రభావమని పేరు.

ఈవిధముగ మనము తిను ప్రతియాహారము యొక్కయు మంచిచెడ్డలు విమర్శించుకొని జాగ్రత్తగా నున్నచో ఆనారోగ్యముండదు, అప్పుడే శరీరబలముగలిగి ధాతుపుష్టికలిగి సరిగ నుండును అట్లు విపరీతముగను అమితముగను తినుచుండెడివో ఆనారోగ్యమును తద్ద్వారా మరణమును కలుగవచ్చును. కనుక సద్వైద్యులు ఆరోగ్యాభిలాషులును ఆహార విషయమున మంచి శ్రద్ధతీసుకొనవలెను. ఔషధచికిత్సకంటెను రోగికి ఆహారచికిత్సనే ప్రధానమని తలచి శ్రద్ధవహించవలెను. అప్పుడే ఎట్టి రోగమును గాని సులభముగ వశపరచుకొని తన్నుతాను తోడిసోదరులను కాపాడగలుగుటకు సావకాశము లేర్పడును. కనుక ఆహారము ఆరోగ్యమునకు ఒక ముఖ్యసాధనము.

ఆర్యసమాజపు ముఖ్యోద్దేశము

నేటిసమాజీకులవలన దేశము నకు లాభమా!

లేకయున్నదికూడనున్నదా!

[ఒకధర్మాభిలాషి]

కాలముతనను అనుసరించి లేకున్నను, తాను కాలమును అనుసరించి వర్తింపవలయునను నానుడి సామాన్యముగా సర్వజనసమ్మతమేకాని ప్రస్తుతఆర్యసమాజీకులు మాత్రము, తమచేతగాకున్నను కాలముచే తన్ననుసరింపనటుల జేయుదుమని, మఱియు ఇదియే వారి ముఖ్యోద్దేశమని ఎంతో డంబముగా గొప్పగొప్ప సంకల్పము లగోచరిస్తిరు. కాలమును మార్చి తన్ననుసరించునటుల జేయుటయనిన, తత్కాలముయొక్క నవయువకుల హృదయములు మార్చుటయే. అప్పుడే కాలముతన్ననుసరించుచున్నదని యనవచ్చును.

బాల్యమునందే బంధుమిత్రవర్గముల బంధమును త్రెంచుకొని, సారహీనమైన సంసారమును తుచ్ఛముగాదలంచి, యోగుల సత్సాంగత్యముచే యోగాభ్యాస, ప్రాణాయామాది విద్యల యందు ఆరితేరి, అఖండ బ్రహ్మచర్యము సల్పి వర్ణాశ్రమధర్మములను చక్కగా నెరవేర్చి, బాల వితంతువుల పాలిటి దైవమై, దినదిన ము క్షీణించుచున్న జాతినుద్ధరించుటకు కాలాహాల సమానమగు విషమునుగూడ భుజించి, కాలమును తన్ననుసరించునటుల జేసినది శ్రీమహర్షి స్వామిదయానంద సరస్వతిదక్క యన్యులెవ్వరు ఇపుడుగానరారు.

ఆర్యసమాజపు ముఖ్యాంగములు

(౧) స్త్రీపురుషుల కనిష్ఠము ౧౬—౨౦—సంవత్సరముల పర్యంతరము బ్రహ్మచర్యముసల్పి వైదిక రీతి విద్యనభ్యసించుట, ౨ శాకాహారమును సేవించు, సమస్తప్రాణులను, తనవలెనే జూచుట 3 మనుష్యులందరు ఒకరితోనొకరుజాతి మత భేదము లెంచక, మాతృ, పితృ మఱియు భ్రాతృభావము చేవర్తించుట. ౪ ప్రతిదినమును సంధ్యాగ్నిహోత్రములు మొదలగు పంచమహాయజ్ఞములు ప్రతినిత్యము తప్పక నాచరించుట. ౫ తనతమ సంతానమునకు సుశిక్షణమిచ్చి యుక్తవయసుయందే పైన విధింపబడినరీతి ౧౬, ౨౦ వర్షఋతువులు వచ్చిన పిదప వివాహము జేయుట మొదలగునవి ఆర్యసమాజముయొక్క ముఖ్యాంగములు. కాని వర్తమానకాలములో ముఖ్యముగా ఆర్యసమాజము కార్యకర్తలు, సన్యాసులు మఱియు ప్రచారకులు మొదలగువారే బహిరంగముగా ఎన్నియో ధర్మసంబంధమైన ఉపన్యాసము లొసంగుచు అంతరంగమున తమతమ గృహములలో వైదికధర్మమునకు విరుద్ధముగా నేమేమియు కర్మలాచరించుచున్నారో గమనించిన ప్రస్తుత ఆర్యసమాజ రూపితావిధినికలన నావగట్టుచేయుచున్నది. శకనడిసంద్రమునవలేమునుగనున్నది దేటపడగలదు, బాల్యవివాహములు వేదమునకు విరుద్ధము, శాస్త్రమునకు సమ్మతము. పాపమునకు హేతువేగాక, ఇట్టివివాహములవలననే మన భారతదేశము పాపభూయిష్టమై క్రమేణా క్షీణించుచు నేటికి ౨౫ కోట్లు విధవలు కన్నీరు మున్నీరుగాజేయుచు. ఎట్టికడగండ్లపాలగుచున్నారో యోచించుడంచని ప్రతి ఆర్యసమాజీకుడు యనును కాని యిందుకొఱకు నియమింపబడిన కార్యనిర్వాహకసభ్యులే వివాహము ఏవస్తువుపేరో తెల్యనితనుతము బాలబాలికలకు బాల్యమునందే వివాహములుజేయుచు. జేయించుచు. వరశుల్కము అగోనుచు ధర్మమును నష్టముజేయుచున్నారు. సమయానుకూలముగ వార్షికోత్సవము అందు మాత్రము మతభేదము ఎంతమాత్రము లేదని వచ్చినవారినందరిని ఏకపంక్తిగా భోజనము చేయించెదరుకాని దానిమంత్రులు మొదలగువారుమాత్రము పక్కతోకను రాయిగట్టినది చక్కగ యగునా యనునటుల పజభోజనము చేయరు. ఎందరినో ఇతర మతస్థులను శుద్ధిజేసి వారివీరికి వివాహములు జేయించెదరుకాని తమసంతానమును మాత్రము వెనుకటి సంకుచితరీతులననుసరించి రేవివాహములు జేసెదరు. ఎక్కడ ఏమిదిక్కులేనివారికి ఎంతమాత్రము మతభేదము లేదని వివాహము కొరకు వధూవరుల మనోసమ్మతమే ముఖ్యమనిచెప్పెదరు కాని వారు మాత్రము సత్కార్యములాచరించు వారల బాలబాలికలను వర్ణభేదము లెంచక యిచ్చుటతెచ్చుట లేదు. ఈరీతిగ జేయుటవలననే ఎందరో ఆర్యసమాజీకులు తమతమ చుట్టములు బంధువులచేత వెలివేయబడుటయేగాక, యిచ్చుకొనుట, పుచ్చుకొనుటకుకూడ దూరమగుచు ఉట్టికెందక స్వర్గముకెందక (శంకరునిపగిది మధ్యనకే)లాడుచున్నారు. కనుక ఆర్యసమాజము కార్యకర్తలు యికనైనతగు శ్రద్ధవహించిధర్మానుసారముగ చెప్పునటుల చేయుచు చేయించుచు దేశమునుద్ధరించుటకు ప్రయత్నించుటమేలు.

క్షయ ఉబ్బసం దగ్గు

శ్వాస, ఆయాసం దగ్గు, పిల్లి కూతలు, శ్లేష్మంపడుట. ఆకలిలేకుండుట. నిద్ర పట్టకుండుట వగైరా 3 రోజులలో గుణం చూపకపోతే మీసొమ్ము ముదరా యిచ్చుటకు గ్యారంటీ 1సీసా రు 10

డాక్టర్ రత్నం బ్రదర్సు మెడికల్ హాల్ ౨౭౩ బి. మలకపేట—హైద్రాబాదు.

వధువుకావలెను

౨౨ సంవత్సరముల వయస్సుగలిగి భూవసతియు, స్వతంత్ర జీవనముగల ఆరు వేల నియోగి బ్రాహ్మణునకు, బ్రాహ్మణులలో యేశాఖకు చెందినను, వితంతువైనను, ౧౩ నుండి ౨౦ సంవత్సరముల వయస్సుకు లోబడిన వధువు కావలెను. ఉత్తరములు రహస్యముగా యుంచబడును.

వివరములు

మేనేజరు

గోలకొండపత్రిక

హైదరాబాదు

The only Leading National Bi-weekly of the whole Andhra Desa

GOLKONDA PATRIKA is The best medium for all traders and dealers — Advertise at once

GOLKONDA PATRIKA

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA PATRIKA is The only popular voice of 7,000,000 Andhras of THE NIZAM'S DOMINIONS

Voume 12 | HYDERABAD - DECCAN Thursday 2 September 1937 | Number 33

ఫెడరేషనుఎప్పుడువచ్చును?

భారతశాసనసభలో ప్రశ్నలు

రైల్వేఛార్జీలకు పై,క్రిందిహద్దు లేర్పరచుటకు ఇండియాప్రభుత్వమున కధికారములు

[illegible]

ఫెడరేషను

[illegible]

చీనా సోవియెటుసంధి వివరములు

కలహరహితము, పరస్పరసహాయము

ఇది రష్యాజపాను సంబంధములకు వ్యసనకారణమా?

షాంఘాయి ౨౯ ఆగస్టు—

పరస్పరమైత్రి యేర్పడుటకు చీనా సోవియెటు మధ్య సంధిపూర్తి గావింపబడినటుల ప్రభుత్వముద్వారా ప్రకటింపబడినది.

పసిఫికుదేశములకు సంపూర్ణ సంరక్షణము యీ సంధివలన చేకూరినటుల చీనా విదేశాంగకార్యాలయ సభ్యుడొకడు వచించుచున్నాడు.

సంధియం దిరుపక్షములవారు సమరమును నిరసించుటయేగాక జాతీయమార్గములకేసమరములు నిరోధకములని యంగీకరించుచు నొకరు కలహకారణులైన వేరొకరు కలహమునకు కారకులు ([illegible]) సాయమొనర్ప కుండుటకు ధయు లొడంబడిరి

ఈసంధికాన్కినగరమున ౨౧ ఆగస్టు కోజా పూర్తియైనటులను ౫ సం॥ ల వరకిది యమలులో నుంచబడుచున్నటుల యంగీకరింప బడినది.

విదేశీయులీసంధిని విరుద్ధరకముగా గణించుచున్న ప్రస్తుతపరిస్థితులందు చీనా సోవియెటు మధ్యజరిగిన యీసంధి జపానున కుద్రేకకారణమగు నేమోయనియు, దీనివలన జపాను సోవియెటు సంబంధములు విషమించు నేమో యని యను సూచించుచున్నారు.

సంధిపూర్తియైనపిదప సోవియెటుప్రతినిధి తనసంతృప్తిని రాయిటరు ప్రతినిధితో నిశదపరచుచు దీనివలన చీనా సోవియెటు స్నేహములు బలవత్తరమగునని నుడివిరి

[illegible]

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయము

[illegible]

విశలాయుర్వేదౌషధాలయ వార్షిక నివేదిక

నేటికాలమున పాశ్చాత్య సంపర్కముల భారతీయుల అదర్శములన్నియు నష్టప్రాయమవని. కాని రానురాను పరమేశ్వరుని కృపవలన కొంతమంది లోకోపకారకులు పరిశీలించి భారతీయుల యాదర్శములే సత్యములని [illegible]

చరిత్ర

[illegible]

ఆటంకములు

[illegible]

రోగుల సంఖ్య

[illegible]

అండమాన్ ఖైదీల నిరశనమంతమగుట

దేశీయుల ఘోషలు ఫలించుట

శనివారంరాత్రి ఖైదీలందరు ఆరు తప్ప వ్రతసమాప్తి నొనరించుట

[illegible]

స్వదేశమునకు రప్పింపుడు.

[illegible]

పఠనాలయ శాఖ

[illegible]

కృతజ్ఞత

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor ... Balakrishna Reddy